




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 16, జూలై, 2025


- ఈ నెల 17న ఐఐటీ బాంబేలో అవార్డు అందుకోనున్న జితేష్ వి. పాటిల్
- జిల్లా కలెక్టర్ కు అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణం.
- జీఐఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికి గౌరవం

వివరాలు 2లో..

## భద్రాద్రి జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్

# అవార్డు



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాం గానికి ప్రతినిధిగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' లభించింది. ఈ అవార్డు ఈనెల 17, 2025న ఐఐటీ బాంబేలో జరుగనున్న 'ఓపెన్ సోర్స్ జీఐఎస్ డే' లో యిస్రో మాజీ చైర్మన్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేయబడనుంది. భారతదేశంలో జిల్లా స్థాయిలో మొట్టమొదటిగా ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్' ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ టెక్నాలజీని ప్రాక్టికల్‌గా వినియోగించడంలో కలెక్టర్ విశిష్టమైన కృషి చేశారు. గోదావరి వరదలపై ఫ్లడ్ ప్రిడిక్షన్ అనాలిసిస్ కోసం జీఐఎస్ ఆధారంగా పరిష్కారాలను అమలు చేయడానికి తొలిసారిగా ప్రయత్నాలు చేయడం, గ్రామీణ స్థాయిలో జీఐఎస్ స్కిల్లింగ్, సామర్థ్య నిర్మాణంలో ఉన్నత నమూన రూపొందించడం వలన కలెక్టర్ కు ఈ అవార్డు లభించింది.



- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష
- కష్టం ఉన్న కాడ కమ్యూనిజం ఉంటది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

## సీతారామ జలాలు జిల్లాలో ప్రతి ఎకరాకు అందాలి

ఆళ్లపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- సీతారామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాలలోని ప్రతి ఎకరాకు నిరంధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడ్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సిపిఐ మండల మూడవ మహాసభ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట సిపిఐ కార్యకర్తలతో మార్కోడు గ్రామంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాం సమ్మయ్య చేత జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి గోగ్గేలా కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026 కల్లా మావోయిస్టులను అంతం చేస్తానని అనడం హాస్యాస్పదమని, 2026 కల్లా భారతదేశంలో ఒక్క బీదవాడు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2లో



## బిసి ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద బీసీల మహా ధర్నా

పాల్గొన్న వనమా రాఘవేందర్

హాజరైన వందలాది కొత్తగూడెం నియోజకవర్గ బిసి నాయకులు

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - స్థానిక సంస్థలలో 42% వెనుకబడిన తరగతుల (బిసిపిఎఫ్) రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిసి ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద బీసీల మహా ధర్నా చేపట్టారు.

2లో




- రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు
- బ్లాక్ ప్లాంటేషన్‌లో చిన్నపాటి దట్టమైన అడవులను సృష్టించాలి
- ఆగస్టు మొదటి వారం నాటికి అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి
- కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపునకు

# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ఖమ్మం, సూర్య బ్యూరో జూలై -15 : జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపునకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.

2లో




## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

6వ పేజీలో...

## బిసి ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద బీసీల మహా ధర్నా

మొదటి పేజీ తరువాయి



ఈ క్రమంలో బీసీ ల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటానికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బలమైన మద్దతు తెలియజేస్తూ వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో బిసి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ బిసి మహా ధర్నా లో జాతీయ బిసి సంఘం భద్రాద్రి జిల్లా యువజన అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ బత్తుల వీరయ్య, బిసి నాయకులు ముత్యాల ప్రవీణ్, ఎండీ హుస్సేన్, మధుసూదన్ రావు,జూపెల్లి దుర్గా ప్రసాద్, బండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలు జిల్లాలో ప్రతి ఎకరాకు అందాలి

మొదటి పేజీ తరువాయి

పోరాటాలు ఫలితంగా పోడు భూములకు పట్టాలు వచ్చాయని, అవి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని పెండింగ్లో ఉన్న గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని. వారు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలు చేయద్దని అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఆయన అన్నారు. ఫారెస్ట్ అధికారులు కొత్త పోడు నరికితే ఆపాలని కానీ సాగులో ఉన్న భూముల జోలికి రావద్దని, త్రీ ఫేస్ కరెంటు లైన్లకు అడ్డుపడకుండా రైతులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. భారతదేశంలో 100 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని ఎంతోమంది సిపిఐ పార్టీ లేకుండా చేస్తామని చెప్పి చివరికి వారే లేకుండా పోయారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ప్రయత్నం చేయకుండా ఫలితం దక్కదని ఒకసారి ప్రయత్నం చేసిన ఫలితం రాకపోవచు, కానీ ప్రయత్నం మాత్రం చేయాలి. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మర్కోడు ప్రాంతానికి చెందినవారు 15 కుటుంబాలు సిపిఐ లో చేరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు.సిపిఐ మండల కార్యదర్శిగా కొమరం హనుమంతరావు, సహాయ కార్యదర్శులు గా వజ్జ పగడయ్య, నరెడ్ల రాంబాబు, ఎస్కే .రహీంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ నాయకులు సహదేవ్ మల్లేష్ సతీష్ సూర్యనారాయణ రాజు సురేందర్ నరేష్ సమ్మయ్య శివ శివ రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చందు నాయక్‌ను హత్య చేయడం దుర్మార్గమైన చర్య

### నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి

### టిజిఎస్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ డిమాండ్




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు చందు నాయక్‌ను కొంతమంది దుండగులు హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రధాన కార్యదర్శిభూక్యా శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు భావాలను సోషలిస్టు భావాలను ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చందు నాయక్ పనిచేస్తున్నారన్నారన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ బాటలో నగరం నడిబొడ్డున భూ పోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలకై భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచిన చందు నాయక్ ప్రజల్లో మరింత బలపడడంతో అంచలంచలుగా ఎదుగుతున్న గిరిజన ముద్దుబిడ్డను ఓర్వలేని దుర్మార్గులు కక్షగట్టి హత్యకు పాల్పడినటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుగులోతు రామచందర్,గణేష్, నగేష్, బాలాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టులో తొలి అడుగుగా, జిల్లా కలెక్టర్ చొరవతో ఐఐటీ బాంబే ఫాసీ జీఐఎస్ దాని భాగస్వామి ఎచ్‌పీఎఫ్ తో కలిసి భారతదేశపు మొట్టమొదటి ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహోర్ట్ ను మే 6, 7 తేదీలలో అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ, కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అగ్రికల్చర్, మైనింగ్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. క్లిష్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ డేటా వినియోగం ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా నేర్పించారు. ఉదాహరణకు, గోదావరి వరదల సమయంలో నీటి స్థాయిని బట్టి ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడ%శీ%, వివిధ పిఎచ్సీ సబ్ సెంటర్ పరిధిలో గల గవర్నమెంట్ స్కూల్స్ నీ జీఐఎస్ ద్వారా మ్యాప్ చేసి, పిఎచ్సీ పరిధిలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల డాక్టర్లను అప్రమత్తం చేయటం. ఈ విధముగా , వివిధ శాఖల సమాచారమును, భౌగోళిక సమాచారంతో కలిపి అనాలసిస్ చేసి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేలా జీఐఎస్ ఉపయోపడుతుంది. భౌగోళిక డేటా ఆధారంగా క్షేత్రస్థాయి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడం వంటి అంశాలపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో కొనసాగుతోంది. ఇటువంటి జీఐఎస్ సాఫ్ట్వేర్ అందరికీ అందుబాటులో, గ్రామీణ ప్రాంతాలకు కూడా అందించటం ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు.తదుపరి దశలో ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, ఐఐటీ బాంబే ఫాసీ జీఐఎస్ సహకారంతో ఓపెన్ సోర్స్ జీఐఎస్ ఉపయోగించి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి భౌగోళిక సమాచారమును ఏ విధముగా ఉపయోగించాలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ల రూపంలో నేర్పించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఇలా మన జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఈ ప్రయత్నంలో కృషి పడిన ఎచ్‌పీఎఫ్ బృందానికి, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని వెల్లడించారు.ఈ అవార్డును ఫాసీ(జీస్ ), ఐఐటీ బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం నిక్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)' కింద ప్రదానం చేయనున్నారు. జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022' ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా ఈ అవార్డులు అందించబడుతున్నాయి.భారత ప్రభుత్వం 2022 డిసెంబరు 28న జాతీయ జియోస్పేషియల్ పాలసీ 2022 ను ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు జియోస్పేషియల్ సమాచారం అందుబాటులోకి తీసుకువచ్చి, ఆ ఆధారంగా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలను కల్పిస్తూ, జాతీయ అభివృద్ధి, ఆర్థిక శ్రేయస్సుకు బలమైన జియోస్పేషియల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం.ఈ విధంగా జియోస్పేషియల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు లభించడం, జిల్లాకు గర్వకారణం.

## స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపునకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



వన మహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగు నీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళా డెయిరీ, తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ద పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని, వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని, మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని, ప్రతి మండలంలో అటవీ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్, రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని, ఆ ప్రాంతంలో మరింత సమర్ధవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులు ఉపాధి హామీ క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా. కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఆధార్ క్యాంపు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఆధార్ కార్డులో తప్పులను సరిచేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 14 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంప్ నేటితో ముగిస్తుందని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇల్లందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఆధార్ కార్డులలో పేరులో తప్పులు, పుట్టిన తేది, చిరునామా, లింగం, ఫోటో, మొబైల్ నంబర్, ఐరిస్, ఫింగర్‌ప్రింట్ వంటి బయోమెట్రిక్ వివరాలలో సవరణలు చేయించుకోవచ్చు. అలాగే ఇప్పటివరకు ఆధార్ నమోదు చేయించుకోని పిల్లలు, వృద్ధులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ నమోదు చేసుకోవచ్చని సూచించారు. అయితే ఆధార్ సవరణలు చేయించుకోవాలనుకునే వారు సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకుని తమ ఆధార్ సమాచారం సరిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పలు సమస్యలపై రెవెన్యూ శాఖమంత్రికి వినతి : ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గంలోని పలు సమస్యలపై శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హైదరాబాదు మంత్రి నివాసంలో మంగళవారం వినతిపత్రం అందజేసారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం. కనకయ్య, నాయకులు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ,పిఎసిఎస్. బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు , ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, మండల నాయకులు ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యానాయక్, గడ్డం మధురెడ్డి,దళపతి శ్రీనివాస్ రాజు,భద్రు నాయక్,పోషాలు, భద్రం, రవి నాయక్, సర్దార్,ఇస్తారీ, లక్ష్మీనారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య లోపం పంచాయతీకి శాపం



## కోతుల బెడదతో బెంబేలెత్తుతున్నా ప్రజలు

## ఎంపిడివోకి బిజెపి వినతి పత్రం

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)–** కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్ళలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, గ్రామస్తులు బెంబేలెత్తున్నామని, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడివోకి బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని, దీని వల్ల కోతులు విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలో గ్రామాలలో చెత్త పేర్కొని ఉండటం, దానికి తోడు వర్షాకాలం అవటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని తెలిపారు. దీని పై సత్వర చర్యలు చేపట్టవలని కోరారు. మొర్రేడు వాగు పరివాహక ప్రాంతాల గ్రామాల్కెన శ్రీనగర్, అశోక్ నగర్, ప్రశాంతినగర్, సంజయ్ నగర్ గ్రామాలలో కోతుల బెడద విపరీతంగా ఉందన్నారు. కోతులు అనేక మందిని గాయపరచటమే కాకుండా కొందరి ప్రాణాల మీదకు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరమే చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నవీన్, శివాజీ, సీనియర్ నాయకులు గోవింద చారి, ఉపాధ్యక్షులు, కవిత, కార్యదర్శులు అరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి**

**అధిక ఫీజులు వసూలు చేస్తున్నాప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి**

**మానవహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి ఫీజు వసూల్లు చేస్తు,పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ భద్రాచలం విద్యాశాఖ అధికారి రమాదేవికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెట్టి జస్వంత్ మాట్లాడుతూ భద్రాచలంలో ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్య చట్టాలను నిర్వీర్యం చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని దీనితో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో 25% ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే నాల్గవ స్తంభంగా పిలవబడే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు ఫీజు 50 శాతం రాయతీ కల్పించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు ఇచ్చినా, భద్రాచలం నిర్వహించబడుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖ జిల్లా అధికారి ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారని విద్యను వ్యాపారం చేస్తు కళాశాలల యజమాన్యాలు ఇష్టారాజ్యముగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా సంస్థల దోపిడి విధానంపై పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఈనెల 20న ఖమ్మం, భద్రాద్రి జిల్లాల బాక్సింగ్ టీమ్స్ ఎంపిక

## బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఆగస్ట్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లో జరగనున్న జాతీయ సబ్ జూనియర్స్ బాలురు,బాలికల పోటీలలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సబ్ జూనియర్స్ బాలురు, బాలికల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ తెలిపారు. మంగళవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన బాక్సింగ్ జిల్లా సర్వసభ్య సమావేశంలో కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ 30కేజీల నుండి 70 కేజీల వరకు 15 విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 20వ తేదీ ఉదయం 8గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తీసుకుని హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు కోచ్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ.ఈశ్వర్ కు సెల్ నెంబర్ 7893669676, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ 9885442131, ఖమ్మం జిల్లా వివరాలకు మాలోత్ రాజా 9949083202 కు సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డీ షమీఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివాసుబ్రమణ్యం, సీనియర్ బాక్సర్ మాలోత్ గౌతమ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతపై మహిళలకు అవగాహన

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘ మహిళలలకు రక్తహీనత పై అవగాహన సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారి దినేష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఇందిరా మహిళ శక్తి సంబరాలలో భాగంగా టేకులపల్లి స్వయం సహాయక సంఘంమహిళ సభ్యుల సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ మహిళలు ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, రక్తహీనత వల్ల నీరసం, ఆయాసం తద్వారా పనులు చేసుకోలేకపోవడం, తరచూ వ్యాధుల బారిన పడటం, తద్వారా అన్ని రంగాలలో వెనుకబడిపోవడం జరుగుతుందన్నారు. రక్తహీనత లోపాన్ని అధిగమించడానికి, కావాల్సిన ఎక్కువ ఇనప దాతువు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ,మంచిదని పెరటి తోటల్లో పెంచిన, ముదురు రంగు ఆకుకూరలను విరివిగా తీసుకోవడం, మునగాకు ,కరివేపాకు, బెల్లంతో తయారు చేసిన, రాగి లడ్డు, నువ్వుల లడ్డు ,పల్లి చెక్క,రోజువారీ తీసుకోవడం, విటమిన్ సి ఉన్న నిమ్మజాతి పండ్లను, విరివిగా తీసుకోవాలని కోరారు . ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు ,రక్తహీనత కు సంబంధించి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, చికిత్స అందిస్తారని ,దీనిని ఉపయోగించుకోవాలని ,మహిళా సంఘాల సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ ,డీపీఎం సమ్మక్క, ఎపిఎం.రవికుమార్ ,సీసీలు సునీల్ కుమార్, నాగేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, కౌసల్య సింగ్ ,ల్యాబ్ టెక్నీషియన్ రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ గుండాల మండల కమిటీ ఎన్నిక

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడవ మండల మహాసభ అల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. గుండాల మండల కార్యదర్శిగా వాగబోయిన రమేష్ ఏకగ్రీవంగా ఎన్ని కావడం జరిగింది. సహాయ కార్యదర్శులుగా గడ్డం శ్రీనివాస్, వుకే సమ్మయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, బికేయంయు జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరంని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తమ బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ, మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ క్రికెట్ టోర్నమెంట్



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– పాల్వంచ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ల ఫ్రెండ్లీ టోర్నమెంట్ సూరారం క్రికెట్ గ్రౌండ్లో జరిగింది. ఫైనల్లో లగాన్ టీమ్, ఆల్ఫా టీమ్ తలపడగా 12 పరుగుల తేడాతో లగాన్ టీమ్ విజయం సాధించింది. అనంతరం మండల అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాము అని,ఇలా టోర్నమెంట్ నిర్వహించడం వలన ఫోటోగ్రాఫర్ల మధ్యలో స్నేహ భావం పెంపొందించుటకు ఉపయోగపడుతుందన్నారు. ఈ టోర్నమెంట్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవస్థాప అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ, కొత్తగూడెం కొత్త మండల ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి గద్దం ప్రభాకర్, పాల్వంచ కార్యవర్గ సభ్యులు అప్పారావు, నరేష్, రఫీ, ప్రతాప్,విద్యాసాగర్, వీరభద్రం, వీరబాబు లు పాల్గొన్నారు.సీనియర్ ఫోటో గ్రాఫర్లు సుభాని, అల్లి రాము, సూర్యం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నాయకులు ఫకీరా రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్వంచ కో ఆపరేటివ్ సభ్యులు గంగుల ఫకీరా రెడ్డి గుండెపోటుతో మరణించారు. మంగళవారం నారాయణరావుపేట లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి సొసైటీల డైరెక్టర్ చౌగాని పాపారావు నాయకులు గంగుల వెంకటేశ్వర రెడ్డి, పర్సా సురేందర్ రెడ్డి, గంగుల నరేందర్ రెడ్డి, గంగుల పుల్లా రెడ్డి,కోట్ల సుబ్బారెడ్డి, గద్దం రాంబాబు, గంగుల వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి : కాపు కృష్ణ దంపతులు

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ డిమాండ్ చేసారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీ ధర్నాలో పాల్గొన్న కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీల మహా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఆర్డినెన్స్ పేరుతో కాల యాపన చేయకుండా తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా,



ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం బీసీ రిజర్వేషన్ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ బీసీల మహా ధర్నాలో తెలంగాణ ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, హుస్సేన్, రంగనాథ్, తుమ్మ శ్రీనివాస్, నిరోషా, మధు, గౌస్, నాగరాజు, విజయ్, సన్నీ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టాలి

**నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి**

**డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించాలి**

**బాధితులకు అండగా నిలబడాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)– ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టాలని, నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులను,సిబ్బందిని అభినందించారు. వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి పాఠశాలను సందర్శించిన సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరి గా బాధ్యతలు స్వీకరించిన ఏజెఎం మురళీధర్ రావు, కరెస్పాండెంట్ జికె కిరణ్ కుమార్ స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల, కొత్తగూడెం ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పూల్ సింగ్ ని పాఠశాల పనితీరు గురించి, విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల తో కాసేపు ముచ్చటించారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి...

**-సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
ఖమ్మం రూరల్ అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఎం డివిజన్ నాయకులు నందిగామ కృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...పాలేరు డివిజన్ లో అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాలేరు డివిజన్ లోని చాలా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్ళు కేటాయిస్తున్నారని దానివలన అర్హులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవ చేసి అర్హులకే ఇళ్ళు కేటాయించాలన్నారు. చాలా గ్రామాల్లో అనర్హులకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేశారని విమర్శించారు.ఖమ్మం రూరల్ మండల కార్యాల యాలు అన్ని ఒకే చోట ఏర్పాటు చేయాలని,వరంగల్ క్రాస్ రోడ్ లోని తరుణి హాట్ లో ఏర్పాటు చేయాలని,రూరల్ మండల లైబ్రరీని కూడా




ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,పొన్నెకంటి సంగయ్య,పి. మోహన్ రావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పొన్నం వెంకట రమణ,పెండ్యాల సుమతి,పద్మ,గాయత్రి భూక్య నాగేశ్వరరావు,వడ్లమూడి నాగేశ్వరరావు,తోట పెద్ద వెంకట రెడ్డి,కొప్పుల ఉపేందర్, పల్లె శ్రీనివాసరావు, యామిని ఉపేందర్,షేక్ రంజాన్,జక్కంపూడి కృష్ణ,మడిపల్లి వెంకన్న,పి.నాగేశ్వరరావు,దొడ్డ వెంకట అప్పయ్య,చామాకూరి రవి,వరగాని మోహన్ రావు,మొరబోయిన పుల్లయ్య,కుమ్మరికుంట్ల శ్రీను,పాపిట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మధిరలో జరిగే సిపిఐ జిల్లా 23 వ మహాసభలను జయప్రదం చేయండి

**- ప్రజల సమస్యలే సిపిఐ ఎజెండాలి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావిశివరామకృష్ణ**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి జూలై 15) సింగరేణి మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.మధిర పట్టణంలో ఈ నెల 19 20 తారీకులలో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పేద ప్రజల సమస్యలే సిపిఐ ఎజెండా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివ రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని తాతా వెంకటేశ్వర్లు నివాస గృహంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలలో దేశ రాష్ట్ర రాజకీయాలపై చర్చ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కార్మిక రైతు వ్యతిరేక చట్టాలు ను వ్యతిరేకిస్తూ జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన



హామీలలో బాగాలైనా ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి పేదవారికి మంజూరు చేయాలన్నారు, వీటితోపాటు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ మండల సిపిఐ కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు మండలసహాయ కార్యదర్శి చేన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న వైరాలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ

**-హాజరుకానున్న ముగ్గురు జిల్లా మంత్రులు, ఐజేయు ప్రతినిధులు**

వైరాసూర్యమేజర్ న్యూస్::
ఈనెల 24న ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మహాసభ వైరాలో నిర్వహించనున్నారు. ఈ జిల్లా మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మరియు ఎంపీలు ఐజేయు జాతీయ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనున్నారు. మంగళవారం వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు వైరా యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, మరియు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు జిల్లా మహాసభల నేపథ్యంలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీలు పర్యవేక్షణలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అతిపెద్ద జర్నలిస్టు సంఘం అంటే యూడబ్ల్యూజే ఐజేయు అని నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడే ఏకైక పెద్ద యూనియన్ అని అన్నారు .వైరాలో జరిగే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, గొల్లమండల విజయ్, మెరుగు కృష్ణ ,ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్, గద్వాల





రవీందర్, ఆది శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, మోటపోతుల బాబురావు, సూతకాని శ్రీకాంత్, మోదుగు వినోద్ ,సత్తెనపల్లి లక్ష్మాచారి ,సాధం సాయి , అక్కిశెట్టి రవితేజ,సయ్యద్.అతావుల్లా, ధర్మపురి రవితేజ, ప్రశాంత్, ఇజ్జగాని మురళీకృష్ణా, నల్లబోలు వెంకటరెడ్డి ,పమ్మి రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య కళాశాలలో అధ్యాపక ఉద్యోగాలకు 17న ఇంటర్వ్యూ

**-మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**



కొత్తగూడెం: సూర్య మేజర్ న్యూస్ :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రొఫెసర్,అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్,సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలకు ఈ నెల 17 (గురువారం) నాడు కళాశాల ఆవరణలో జరగనున్న ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులకు ప్రొఫెసర్ రూ 1లక్ష 90వేలు , అసోసియేట్ ప్రొఫెసర్ రూ 1లక్ష 50వేలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూ 1లక్ష 25వేలు, సీనియర్ రెసిడెంట్ కు రూ 1,06461 జీతం చెల్లించబడుతుందని అన్నారు.అర్హత ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారం కొరకు వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు.

# పత్తి పైరును పాడు చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



కల్లూరు సూర్య న్యూస్ జూలై 15 :
మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన గింజుపల్లి అర్జునరావు అనే రైతు రంగాపురం వెళ్ళే రోడ్డులో ఉన్న తన 4 ఎకరాల పత్తి పంట ను సాగు చేయగా అందులో 15 కుంటల పత్తి పంట ను ఆగం చేశారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబధిత పోలీసు అధికారులు ఇట్టి విషయం పై స్పందించి న్యాయం చేసే విధంగా చూస్తారని బాధిత రైతు వాపోతున్నారు.

# మాజీ సర్పంచ్ వెంకటరావు మృతి



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఎర్రు వెంకటరావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి చెందిన వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామానికి వెళ్లి మృతుడు వెంకటరావు భౌతికాయానికి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం మాజీ టెంపుల్ బోర్డ్ చైర్మన్ బాలూరు వెంకటేశ్వర రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు అనుమోలు.వెంకటకృష్ణారావు, యరమల పూర్ణచంద్రా రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి.బాబురావు, యూత్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, జంగా ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిట్ల శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల

## -చేసిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

వైరా సూర్య మేజర్ న్యూస్ః-



వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు వేద మంత్రోత్సవాల మధ్య నీళ్లు విడుదల చేసిన శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్.మరియు రాష్ట్ర గిడ్డంగ ుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయలనాగేశ్వరరావు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుపువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాం దాస్ నాయక్ మాట్లాడుతూ... ఈ రాష్ట్రాల పదేళ్ల తర్వాత అధికారులకు వచ్చాక రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని ఆ ఆనందం కోసం కాంగ్రెస్ పార్టీ ఎక్కడ దాకా అయినా పోవడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్ష పార్టీ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండల హెడ్ క్వార్టర్ లో నియోజకవర్గానికి తలమానికంగా ఉన్న వైరా రిజర్వాయర్ నుంచి ఆ యొక్క ఆయకట్టుకు సాగునీళ్లు విడుదల చేసి రైతుల 22 వేల ఎకరాలకు సాగునీరు అందించడం వల్ల ఎక్కడున్నా రైతులు వారి యొక్క ఆనందానికి అవధులు లేకుండా పోయాయని శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.తెలియేసినారు ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ ఆయకట్ట రైతాంగ మొత్తం నీళ్లు విడుదల చేసిన సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు... కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, రాష్ట్ర మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికే రత్నం, పమ్మి



అశోక్ , మట్టూరి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీను, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొండయ్య, వెజెండ్ల సాయి , చల్లా ప్రతిభ రెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, షేక్ సైదా, నార్వనేని అశోక్, గుత్తా రామారావు, గుత్తా కళావతి, పొట్లపల్లి శ్రీను, శీలం సురేందర్ రెడ్డి, తేళు ్ళరి వీరయ్య, గోసు రాధాకృష్ణ, తోటకూర నాగేశ్వరరావు, పల్లం రాజు, మోరంపూడి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త మందలించాడని భార్య మృతి

**- మృతురాలికి ఒక కుమారుడు , ఒక కుమార్తె .**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసు వారు.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



భర్త మందలించాడని యాంటీ బయోటిక్స్ టాబ్లెట్లు మింగి భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం అర్ధరాత్రి సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో చోటుచేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన గొళ్ళమూడి గోపి, 2018 సం"లో సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన దుర్గా భవాని (28) ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. సోమవారం భర్త భార్య గొళ్ళమూడి దుర్గ భవాని నీ మద్యం మత్తులో మందలించటంతో మనస్థాపానికి గురి అయిన దుర్గాభవాని సోమవారం రాత్రి ఇంట్లో ఉన్న యాంటీబయటిక్ టాబ్లెట్లను మింగి అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడగా వెంటనే మృతు రాలని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అక్కడ నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించటంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించారు. మృతురాలికి భర్త గోపి, ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు, ఈ సంఘటనతో సిద్ధారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి చేరిక

**- రుద్రాక్షపల్లి గ్రామం బి ఆర్ ఎస్ నాయకులు**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

రుద్రాక్షపల్లి గ్రామం నుండి బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో లో బి ఆర్ ఎస్ మాజీ వార్డ్ నెంబర్లు మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరినారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మట్ట రాగమయి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందుతున్న కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కు మెచ్చి కాంగ్రెస్ పార్టీ లోకి చేరినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి కి అన్నివిధాలా సహాయ, సహకారం అందిస్తాను అని తెలియజేసినారు.కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారు మాజీ వార్డ్ నెంబర్ ఏసురి ప్రసాద్, మాజీ వార్డ్ నెంబర్



లావుడ్య చెన్నారావు, మాజీ వార్డ్ నెంబర్ గంప మధు, ఆదివాసీ నాయకులు గంట చెన్న కేశవులు, ఆంగోతు శ్రీను ( టాపి శ్రీను), గంట అశోక్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది..ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,రుద్రాక్షపల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఒగ్గు భూపతి రెడ్డి, పిన్నమనేని దామోదర్ రావు, బత్తుల భరత్ కుమార్, హలవత్ అర్జున, ధరవత్ కృష్ణ, కోర్స వసంత రావు, కుంట కృష్ణ సోయం సత్యం,చీళ్ళ గోపి నాథ్, కొండ్రు ప్రతాప్, జారే బాబురావు, ధరవత్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు..

# ఓబీసీ నేత ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు......

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ చింతకాని మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు ను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మండల కాంగ్రెస్ నాయకులు బృందం అతని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో... ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అలవాల జనార్ధన్, మండల ఎస్సీ సెల్



సీనియర్ నాయకులు చాట్ల చంద్రం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తడకమళ్ళ రమేష్, మండల ఎస్సీ సెల్ అడ్వైజర్ ఇటుకరాళ్ల లెనిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సుబ్బయ్య,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే పాషా, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మైనార్టీ సీని యర్ నాయకులు ఎస్కే కాసిం, సట్టు రామలింగయ్య, పరామర్శించారు.

# లింగగూడెంలో సీపీఐ మండల మహాసభలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

సిపిఐ తొమ్మిదవ మండల మహాసభ బుధవారం జరగనున్నట్లు సిపిఐ కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పెనుపల్లి మండలం లింగగూడెం గ్రామంలో జరిగే సిపిఐ తొమ్మిదవ మండల మహాసభలకు సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు సింగు నరసింహారావు, దండు ఆదినారాయణ హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ అభిమానులు, సభ్యులు హాజరై విజయవంతం చేయాలని సుధాకర్ కోరారు.

# సీజన్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

**- మండలంలోని అన్ని వసతి గృహాల్లో దోమల మందు పిచికారి**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....






పెనుబల్లి మండలంలోని వసతి గృహాల్లో దోమల మందు పిచికారి మొదటి విడత పూర్తయినట్లు వైద్య శాఖ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా లంక సాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికల వసతి గృహాలలో సీజన్ వ్యాధులను నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. లంక సాగర్ పిహెచ్సి పరిధిలోని లంక సాగర్ కేజీబీవీ, వియ్యం బంజర ఎస్సీ బాలురు, పెనుబల్లి ఎస్సీ బాలికలు, టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికలు, ఉప్పలచిలక కేజీబీవీ బాలికలు, ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ బాలురు, కుప్పెనకుంట్ల టీజీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ బాలురు, చివరగా లంకపల్లి ఎం జె పి టి డబ్ల్యూ బి సి, వసతి గృహాలలో ఏసియన్ ఐదు శాతం మందు పిచికారి చేశారు. ఫ్రైడే ఫ్రైడే లో భాగంగా ఆంటీ లార్వా ఆపరేషన్ వాటర్ డి వాటరింగ్ నిర్వహించారు. వసతి గృహాల్లో ఉన్న బాల బాలికలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు. వ్యక్తిగత శుభ్రత పట్ల, సీజన్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ శ్రీనివాస్, బి నాగేశ్వరావు, ఎస్.కె బసిరుద్దీన్, లికిత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి.....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ఆగస్టు 15 నాటికి ఆయిల్ పామ్ ప్లాంటేషన్ నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి**

**-కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 4472 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసామని, 2522 ఎకరాలలో మొక్కలు నాటితే 931 ఎకరాలలో మాత్రమే డ్రిప్ ఏర్పాటు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగుకు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో పురోగతి కనిపించని పక్షంలో వేరే కంపెనీలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 15 నాటికి జిల్లాకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాం తరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న విస్తీర్ణం అనుగుణంగా ఒకే కంపెనీపై ఆధారపడకుండా పలు కంపెనీల ద్వారా త్వరగా మన రైతుల పొలాల్లో డ్రిప్ సౌకర్యం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ రైతులకు అవసరం ఉన్న చోట విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కోసం రైతులు డబ్బులు చెల్లించిన సత్వరమే పని జరిగేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, హార్టికల్చర్ అధికారిణి అనిత, ఏడిఏ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్**

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్ అన్నారు. మంగళవారం వైరా మండలం గన్నవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే చేసి గ్రామ కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం వైరా మండల అధ్యక్షులు జయరాజు అధ్యక్షతన జరిగిన సభలో తూము సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల పట్ల చిన్నచూపు చూస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు చాలా కష్టాలు పడుతున్నా ప్రభుత్వాలు పాలకులు పట్టించుకోవడంలేదని, సొంత ఇండ్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని, రేకుల ఇళ్లు, గుడిసెల్లో ఉంటున్న వాళ్ళకి ఇవ్వట్లేదని, వ్యవసాయ కార్మికులకు కూలి బీమా కల్పించాలని, కూలీలు అందరికీ సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గన్నవరం గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లయ్య, కారుమంచి సుధాకర్ తోపాటు ఎనిమిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రావమ్మ, జోజి యాకోబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ జగదీష్ పాల్ మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్న 100 మంది విద్యార్థులకు 35వేల రూపాయ ల విలువగల నోటు పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్, గ్రామ పెద్దల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ పాల్ ను గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాస్టర్ జగదీష్ పాల్ మాట్లాడుతూ భారతదేశంలో సమానత్వం మరియు సామాజిక న్యాయానికి పునాది ఆర్టికల్ 15 గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, గ్రామ పెద్దలు కొరివి మోహన్ రావు, పెద్దమళ్ళ. రాంబాబు, శీలం కృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, సీనియర్ అధ్యాపకులు గడ్డమడుగు. రామా రావు, తిరుపతి రెడ్డి, సర్వేశ్వరరావు, రహీం, బీసీ కాలనీ ప్రధానో పాధ్యాయులు జంగా గురునాథరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**- నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం కారేపల్లి మండల వాసులకు రూ. 6లక్షలు మంజూరు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 15) సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురానికి ఆరు లక్షలు ఒక వ్యక్తికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండ ేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బాస్వరం కరిగించే బ్యాక్టీరియా పై అవగాహన

**వైరాటౌన్(సూర్య న్యూస్):-**



బాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా గురించి సోమవరం గ్రామంలో వరి రైతులకు అవగాహన కల్పిస్తూ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వైరా వ్యవసాయ శాఖ ఆద్వర్యం లో మంగళవారం రైతుల పొలంలో పిఎస్బిని ఇసుకలో కలిపి చెల్లించారు. మండల వ్యవసాయాధికారి మంజుఖాన్ రైతులతో మాట్లాడుతూ భూమిలో నిల్వ ఉండి లభ్యం కాని స్థితిలో ఉన్న బాస్వరంను కరిగించి మొక్కకు అందించే విధంగా ఈ బ్యాక్టీరియా పనిచేస్తుందని వివరించారు. రసాయనిక డిఏపి వాడకాన్ని తగ్గించి భూమిలో నిల్వ ఉన్న బ్యాక్టీరియాను ఉపయోగించు కోవాలని కోరారు. బ్యాక్టీరియాను పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, ఇసుక తో కలిపి చల్లుకోవచ్చని వివరించారు. నీటితో కలిపి పిచికారి కూడా చేసుకోవచ్చని తెలిపారు. పంట వేసిన 5 వ రోజునుండి పి ఎస్ బి ని ఉపయోగించ వచ్చని తద్వారా వచ్చే ప్రయోజనాలను ఏ ఓ వివరించారు. కార్యక్రమం లో రైతులు కొల్లి శ్రీనివాసరావు, గొల్లపూడి వెంకటేశ్వరరావు, గొల్లపూడి హరినాథ బాబు, కొల్లి నరసింహారావు, హనుమంతరావు, మేడిశెట్టి కృష్ణ, ఏఈఓలు రాజేష్, వాసంతి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లో వోల్టేజ్ ఉండటంతో ..కొత్తగా వోల్టేజ్ ని పెంచిన ఎస్ఈ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 15)మండలం లోని చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు వ్యవసాయదారులకు "లో వోల్టేజ్"సమస్యను అధిగమించుటకు పెరుగుతున్న వ్యవసాయ కనెక్షన్ల లోడును దృష్టిలో ఉంచుకొని చీమలపాడు సబ్ స్టేషన్ లో కొత్తగా రెండవ 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను గౌరవ ఎస్ ఈ ఖమ్మం శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి చేతుల మీదుగా ఛార్జ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్ ఈ ఖమ్మం శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఖమ్మం ఎంఆర్టి కన్స్ట్రక్షన్ డి ఈ బద్రు పవర్ ఖమ్మం టౌన్ డి ఈ రామారావు ఏడి ఈ ఎస్ పి ఎం మరియు టిఆర్ఇ రాందాస్ కొత్త లింగాల ఏడిఈ ఆనంద్ కుమార్ చీమలపాడు ఏఈ రామకృష్ణ, ప్రొటెక్షన్ ఏఈ రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**-ప్రతి ఒక్క అధికారి విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి...... ,-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రభుత్వ కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-ప్రభుత్వ సిబ్బందికి తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు**

**-క్యాంటీన్ లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాల యాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళి కాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్





ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సి బ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెల వుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖా స్తులను మానవతా దృక్పథంతో పరిశీలి ంచి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# వృధా నీరుని మంచినీరుగా తయారు చేయాలి

**-హెవీ వాటర్ ప్లాంట్ జిఎంతో జిల్లా కలెక్టర్ సమావేశం.**

**-గిరిజన స్వయం సహాక సంఘం ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ కి ప్రతిపాదనలు, -ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల పరిధిలో ఉన్నటువంటి బారాజల కర్మాగారంలో జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్ తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్డబ్ల్యూఎస్, మరియు ప్లాంట్ అధికారులతో ఆయన మాట్లాడు తూ ప్రతిరోజు సుమారు గోదావరి జిల్లాల నుండి రెండు లక్షల లీటర్ల నీటిని కర్మాగారానికి తరలించడం ద్వారా దాని నుండి హెవీ వాటర్ కి కావలసిన డ్యూటీరియం ఆక్సైడ్ కి స్వచ్ఛమైన నీరుని సేకరించి మిగిలిన నీరు సుమారు 200 లీటర్లను తిరిగి గోదావరి జిల్లాలకు తరలి స్తారు. ఈ నీటిలో హానికరమైన ఎటువంటి కెమికల్స్ లేకపోవడంతో ఆ నీటిని త్రాగునీరుగా తయారు చేసుకోవడానికి అనువుగా ఉంటుందనివ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టి సాధించారు. ఈ నీటినీ టెస్టింగ్ కి పంపించి త్రాగునీరుకి కావలసిన మినరల్స్ ని



యాడ్ చేయ డం ద్వారా మినరల్ వాటర్ గా ఉపయోగించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని, దీని ద్వారా స్థానిక గిరిజన స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్మాణం చేపట్టడం వలన వారికిఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిదర్, ఎంపీ ఓ ముత్యాలరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, తిరుమలేష్, డి ఈ బ్రహ్మదేవ్, ఏ ఈ కిషోర్, పోరా జల కర్మాగార అధికారులు జిఎస్ఎస్ వి శర్మ, డీజీఎం (ఈఎస్) రజిక్ అహ్మద్ బిజీయం (యు) కె.తిరుమలరావు డీజీఎం (పి) జి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి . వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం...క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు

**- ఎస్సై ప్రవీణ్ కుమార్ కు ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిసిఆర్బీ నుంచి కోర్టు పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసా పత్రం అందజేసి, అభినందించారు. హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం జరిగిన నెలవారి క్రైమ్ సమీక్షా సమావేశం అనంతరం ఆయన ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు నిర్వహించేవారు అంకితభావం, క్రమశిక్షణతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకొని వివిధ కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డిసిఆర్బీ డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డిసిఆర్బీ సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.



# గ్రామ, పట్టణ శాఖలు పార్టీకి పునాదిరాళ్లు

**-శాఖ కార్యదర్శి పదవి అలంకారప్రాయం కాకూడదు**

**-ఈనెల 19 జరిగే రామవరం బ్రాంచ్ మహాసభను విజయవంతం చేయండి**

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-**

భారత కమ్యూనిస్టు పార్టీకి గ్రామ ,పట్టణ శాఖలే పునాది రాళ్ళని, గ్రామ పట్టణ శాఖలు ప్రతిష్టంగా ఉంటేనే పార్టీ నిర్మాణాత్మకంగా ఉంటుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సిపిఐ గ్రామ ,పట్టణ శాఖ మహాసభలో భాగంగా రామవరం నెహ్రూబస్తీ, లక్ష్మీ టాకీస్ ఏరియా 1,2, నేతాజీ బస్తి లో శాఖ మహాసభలు మంగళవారం నిర్వహించారు. ప్రతి శాఖ కార్యదర్శి ప్రజలతో మమేకమై నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలని వారికి సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలు ఉన్నంతవరకు, భూమి పై జీవం ఉన్నంతవరకు



కమ్యూనిస్టు పార్టీలు ఉంటాయని అన్నారు. ఈ నెల 19వ తారీకు రామవరం లో జరిగే డివిజన్ మహాసభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారికి పిలుపునిచ్చారు. అనంతరం కమిటీలను ప్రకటించారు .నెహ్రూ బస్తి లక్ష్మీ టాకీస్ ఏరియా 1, లక్ష్మీ టాకీస్ ఏరియా 2, నేతాజీ బస్తి శాఖ కార్యదర్శిగా రావుల దాసు, ముద్దం మార్తమ్మ, రామ్ రాకేష్, ఎస్కే అస్లాం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అల్లకొండ మోహన్, ఓం నారాయణ, ఎస్ కే జానీ, తమ్మ సత్యనారాయణ, వాసం బాబు, మహిళల కార్యదర్శులుగా తమ్మ దుర్గ, తహేర, రహేన, రాజేశ్వరి, సుప్రియ పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి...!

**-ఇంటిపై దాడికి యత్నిస్తున్న మహిళలపై చర్యలు తీసుకోవాలి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



విలేకరుల సమావేశంలో బాధితుడు కొర్లకంటి అశోక్ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ (7)లో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న తమపై,ఆక్రమిత స్థలంలో ఇల్లు నిర్మించుకున్న పలువురు మహిళలు ఇంట్లోకి చొరబడి దాడికి యత్నిస్తు,దుర్భశాలడుతూ మమ్ముల్ని భయ భ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకుని పోలీస్ వారు తమకు న్యాయం చేయాలని బాధితుడు కొర్లకంటి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఖమ్మం అర్బన్ మండలంవెలుగు మట్లసర్వే నెంబర్ (415)లో సొంతంగా స్థలం కొనుగోలు చేసుకుని కొన్నేళ్లుగా నివసిస్తున్నాం.అశోక్ ఇంటికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సదరు వ్యక్తులు మతపరమైన చర్చి నెలకొల్పడమే కాకుండా,తమ ఇంటికి అనుకుని బాత్రూములు నిర్మించారని పేర్కొన్నారు.ఇట్టి విషయంపై ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్,ఆర్డీఓ కు ఫిర్యాదు చేయగా,సిబ్బంది వచ్చి కూల్చివేసినట్లు తెలిపారు.అయినప్పటికీ సదరు వ్యక్తులు కూల్చిన ఇంటి సామాగ్రిని తీసుకొచ్చి,తమ ఇంటి ముందు వేసి ఘర్షణ కు దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అశోక్ ఆరోపించారు. చర్చికి సంబంధించిన వ్యక్తి,కొంతమంది మహిళలను తమ ఇంటిపైకి పంపిస్తూ,దాడికి పాల్పడేవిధంగా చంపుతామని బెదిరిస్తున్నారని అన్నారు. చర్చి ఫాస్టర్,తన సంబంధికుల వల్ల తమకు ప్రాణహాని ఉందని,పోలీస్ వాళ్ళు తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని అశోక్ తో పాటు వారి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**-ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాడండి**

**-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరా సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సంస్థలపై పార్టీ శ్రేణులు ప్రజలను సమీకరించి పోరాడాలని, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కమిటీ సభ్యులు చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, మునిసిపాలిటీ పరిధిలో ప్రజలు స్థానికంగా అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, గతంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక స్థానిక పోరాటాలు నిర్వహించామని, అయినా ముఖ్యమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయలేదని విమర్శించారు. స్థానిక సమస్యలతో పాటు మౌలికమైన సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాడాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మాటలతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ముందుచూపుతో రైతులకు ఇబ్బంది రాకుండా కృషి చేయాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, మచ్చా మణి, మండల కార్యదర్శులు దొంతబోయిన నాగేశ్వరావు, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, కే.నరేంద్ర, అంబటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ నాయకులు బానోతు బాలాజీ, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, తాతా పద్మ, తోట నాగేశ్వరరావు, బాధావత్ శ్రీనివాసరావు, వజ్జా రామారావు, ఏర్పుల రాములు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, తూము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడుదాం...

**-బేగ్ నాగుల్ మీరా 18 వర్ధంతి సభలో..బోంతు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి తమ జీవితం అంతా పేదప్రజలకోసం అంకితం చేసి అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం నేటి తరం నాయకులు కార్యకర్తలు పాటుపడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ట లు కార్యకర్తలను కోరారు.మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ బేగ్ నాగుల్ మీరా 18వర్ధంతి సభను గ్రామ శాఖ కార్యదర్శి షేక్ అఫ్జల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.సీపీఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా బేగ్ నాగుల్ మీరా,మాజీ సర్పంచ్ దొడ్డపనేని రామయ్య విగ్రహాలకు సీనియర్ నాయకులు చింతనబోయిన నాగులు కంకణాల చిన్న బిచ్చాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి ఆశయాల కోసం పనిచేస్తామని వందలాది మంది తో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో బోంతు రాంబాబు తాళ్లపల్లి క్రిష్ట లు మాట్లాడుతూ బేగ్ నాగుల్ మీరా చనిపోయి 18 సంవత్సరాలు గడిచిన గ్రామ ప్రజల్లో గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారన్నారు. గ్రామంలో ఒకవైపు కూలీపోరాటాలు, సారా వ్యతిరేక ఉద్యమాలు చేస్తూ పెత్తందారీలు , భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడటంలో కీలక పాత్ర పోషించేవారన్నారు. శత్రువులు ఎన్ని దాడులు చేసిన ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేవాడన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతం పేరుతో దేశాన్ని అంబాని ఆదాని లకు అమ్ముకుంటూ కార్పొరేట్ వ్యాపారం చేస్తుందని మండిపడ్డారు. బిజెపి కి వ్యతిరేకంగా పోరాడిన,ప్రశ్నించిన వారిని అన్యాయంగా జైల్లో పెడుతూ పైశాచికంగా ఆనందం పొందుతున్న బిజెపి ని గద్దె దించడమే సరియైన మార్గం అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు రాజకీయాలకుతీతంగా కేటాయించాల్సిన నైతిక బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ పేరుతో అర్హులకు కాకుండా అనర్హులకు ఇస్తున్నారని ప్రభుత్వ నిబంధనల్ని తుగ్గలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా మంజూరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూరి గుడిసెలో నివాసించేవారికి కాకుండా దర్జాగా డాబాల్లో అన్ని సౌకర్యాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం సరియైందికాదనీ ఇచ్చరించారు. అనంతరం సీపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం మాట్లాడుతూ బేగ్ నాగుల్ మీరా చదువుకోకపోయిన ప్రజా పోరాటాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడంలో మంచి దిట్టని ఆయన పోరాట పటిమను గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు వైరా టౌన్ కార్యదర్శి చింతనిప్పు చలపతి రావు డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపనేని క్రిష్ణార్జున్ రావు శాఖ కార్యదర్శి మిద్దె రామారావు సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య బేగ్ నాగుల్ మీరా కూమారులు రోషన్ బేగ్ రషీద్ బేగ్ ఖాసీంబేగ్ సురబి బజార్ పామర్తి నాగయ్య ఆనుమోలు వెంకటేశ్వర్లు తెల్లబోయిన రామకృష్ణ అనుమోలు క్రిష్ణ అజాద్ ఆబిద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# మనవాదంతో ముందుకు వెళదాం..

**- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శాంతి యుత ఐక్య పోరాటాలకు సిద్ధం అవుదాం.., -ముస్లిం మైనారిటీలంటే ఓటు బ్యాంకులే కాదు.. అర్పివి సైన్యమని చాటి చెబుదాం.. -ఖబరస్తాన్ షాదీఖానాల ఏర్పాట్ల కోసం గళ మెత్తి సాధించుకుందాం.., -శాంతి ర్యాలీ అనంతరం తహశీల్దార్ కు వినతి, -మరిపెడ బంగ్లా మండల స్థాయి సదస్సులో జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



మహబూబాబాద్ జిల్లాలో మరిపెడ బంగ్లా సమస్యల పరిష్కారం కోసం మనమంతా మనవాదం తో ముందుకు వెళ్లి (ప్రాబ్లమ్స్) సాలువ్ చేసుకుందామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఉద్బోధించారు. మంగళవారం మరిపెడ బంగ్లా మండల కేంద్రంలో మర్కస్ మస్జిద్ ప్రెసిడెంట్ (సదర్) రజబ్ అలీ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల మాదిరిగా చూస్తున్న రాజకీయ నేతలకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సైనికులు చెంపపెట్టు కావాలని పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కారాన్ని గాంధేయ, శాంతి మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించు కుందామని ఆయన సూచించారు.. ప్రజాస్వామ్య దేశంలో సమస్యలు అనేకంగా ఉత్పన్నమవుతాయని వాటిని అప్పటికప్పుడే సంయమనంతో సమాలోచన చేసి మన హక్కుల సాధన కోసం సమిష్టిగా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమస్యలు ఉండవని ఆయన పునరుద్ఘాటించారు... ముస్లిం మైనార్టీల ప్రధాన ఎజెండాలో భాగంగా మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ప్రతి మండలంలో ఉర్దూగర్ షాధి ఖానా, ప్రతి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఖబరస్తాన్ కు స్థల కేటాయింపు, ప్రతి మండలానికి ఒక జనాజా వాహనాన్ని అందుబాటులో ఉంచే విధంగా తమ కార్యచరణ ఉండ బోతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సంస్థ కార్యక్రమాలు, నూతన కమిటీల నియామకాలు జరగబోతున్నాయని పేర్కొన్నారు.. దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో శాంతి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో గ్రామ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ హక్కుల సాధన కోసం గళాన్ని విప్పే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. అల్లాహ్ దయతో ప్రతి కార్యక్రమం శాంతి మార్గంలో నిర్వహించుకుంటూ తమకంటూ ఒక ప్రత్యేకత సాధించు కోవాలన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టిలో ప్రత్యేకతను సంతరింప చేసుకుని తమ హక్కులను సాధించుకుందామని కోరారు.. సదస్సు అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శాంతి ర్యాలీతో మరిపెడ బంగ్లా సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం ప్ల కార్డులు చేతబూని హమ్ సబ్ ఏక్ హై, రాజ్యాంగ పరిరక్షణ వేదిక వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మరిపెడ బంగ్లా వీధులు మార్మోగాయి.. శాంతి ర్యాలీతో తహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని తహసిల్దార్ కృష్ణవేణికు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ కృష్ణవేణి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. తొలుత అన్ని గ్రామ, మండల కమిటీల సభ్యులు, ఇంచార్జిలు, బాధ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించగా.. కమిటీ నేతలు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సదస్సులో అధ్యక్షులు యాకుబ్ జానీ, సభాధ్యక్షులు రజబ్ అలీ సాహెబ్, నియోజకవర్గ. అధ్యక్షులు హాజీ. జహంగీర్, డాక్టర్ నజీర్ , హౌసింగ్ బోర్డ్ మస్జిద్ అధ్యక్షులు సర్వర్, ఖాజీ.షాబుద్దీన్ ,మక్బూల్, జేపీసీ సలీం, బాసిద్, అఫ్జర్, సర్వర్, జహంగీర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ అఫ్జల్, తాజుద్దీన్, పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్. డాక్టర్ నజీర్, తిరుమలయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా తదితరులున్నారు..

# యంత్రాలు సకాలంలో అందించారా..!

**-కొనుగోలు కేంద్రాలలో ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలా**
**-అధికారులు,రైతుల వద్ద వివరాలను సేకరించిన**
**-రాష్ట్ర కో- ఆర్డినేటర్ బి.ఎన్.రావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖరీఫ్,రబీ సీజన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కు సంబంధించిన యంత్ర పరికరాలు సకాలంలో అందించరా లేదా అనే విషయాల పై ప్రభుత్వం నియమించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బీ.ఎన్.రావు ఆరా తీశారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో యంత్రాలను, ఫ్యాడీక్లీనర్,తేమ శాతం యంత్రం,ఎలక్ట్రానిక్ కాంటాలు,లిఫ్టర్ మరియు క్లీనర్ యంత్రాలను పరిశీలించారు.ప్రభుత్వం ఇచ్చిన యంత్రాలు ప్రస్తుతం ఉన్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలి ంచారు. అనంతరం మార్కెట్ కార్యాలయం లో సొసైటీ సీఈవోలు, ఐకేపీ,మార్కెట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యంత్రాలు కొనుగోలు సమయంలో సంబంధిత అధికారులు అందిం చరా లేక జాప్యం చేశారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎం ఎస్ పి యంత్రాలు 350 టార్పాలిన్ లు,15 వేలు, ఎలక్ట్రానిక్ కాంటాలు 350, హేమ శాతం పరిశీలన యంత్రాలు 362లను జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాలను సరఫరా చూసిన వాటి వివరాలు అవి సక్రమంగా పనిచేస్తున్నయా లేదా మరమతులతో ఇబ్బంది పెట్టాయా... వాటి కండిషన్ ఎలా ఉంది ఇంకా కేంద్రాలకు ఏమైనా సౌకర్యాలు కావాలా అని అటు రైతుల నుంచి అటు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. కేంద్రాల వారిగా యంత్రాల పంపిణీ పై సమా చారమును తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల ఇంకా విజయవంతంగా నిర్వహిం చేందుకు ఏమైనా చేయాలా అనే విషయం గురించి చర్చించారు. జిల్లాలోని రైతులు ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు,మార్కెటింగ్ శాఖ అధికారులు కేంద్రాల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వంకు నివేదికను అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు మార్కెటును సందర్శించినట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ బి.ఎన్.రావు పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలిమ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు అర్హత ఉన్న వారికి మంజూరు చేయాలి

**-స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలకు పోటీ**
**- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇళ్ల ను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో మంగళవారం పదాదికారుల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల ను ఏకపక్షంగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి పేదలకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కు చిత్తశుద్ది ఉంటే ఇళ్ల మంజూరు విషయంలో మరోమారు . పునారాలోచించాలని డిమాండ్ చేశారు.చాలా గ్రామాలలో అర్హత లేని వారికి ఇళ్ల ను మంజూరు చేసి..అర్హత ఉన్న వారిని పక్కన పెట్టారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శులు మెల్లబోయిన గోవిందరావు బాజా రామకృష్ణ నాయకులు సూర్య పెల్లి జ్ఞాన రత్నం కొండ హర్షవర్ధన్ రా పెల్లి కొండలు,కందరబోయిన వెంకట రమణ,రమేష్,ఇస్లావత్ నాగేశ్వరరావు, కందరబోయిన గోపి, సతీష్, చక్రపాణి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తులో మీరందరూ బహుమానము పొందినట్టుగా పరిగెత్తుడి

**-యెహోవా కొరకు ఎదురుచూడు వారు అలయక పరుగెత్తెదరు**
**-దైవ సేవకులు పాస్టర్ ఐజాక్,జీసస్ హోమ్ ఫైర్ మినిస్ట్రీ నర్సంపేట**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో దైవ సేవకుల సదస్సు పాస్టర్ జాన్ మందిరంలో పాస్టర్.టీ.విల్సన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.కే.ఆనంద రాజు,సిస్టర్ సంధ్యారాణి హాజరైనారు.దైవ వర్తమానం అందించటానికి హాజరైన పాస్టర్ ఐజాక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరలోక రాజ్యం కొరకు పరుగెత్తు వారందరూ... బహుమానము పొందునట్లుగా ప్రతి ఒక్కరూ పరుగెత్తాలని తెలియజేశారు. యెహోవా కొరకు ఎదురుచూసేవారు నూతన బలాన్ని పొందుతారని అన్నారు.యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదని ఎవరైతే ఎదురు చూస్తారో వారికి అన్ని ప్రభువైన క్రీస్తు అందిస్తారని అన్నారు.ప్రభువు పరిచారకులుగా బ్రతికిన కాలమంతా ప్రభువు కొరకు బ్రతుకుతూ అనేక ఆత్మల్ని రక్షించాలని సేవకుల్ని కోరారు.ఈ కూడికలో పాలుపంచుకున్న ప్రతి సేవకుడికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు,సేవకురాళ్లు పాలుపంచుకొని ప్రభు ఏసుక్రీస్తు నామములో ఆత్మీయ ఆనందాన్ని పొందారు.

# ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మిట్టుపల్లినాగి పుట్టినరోజు వేడుకలు

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



జిల్లా కాంగ్రెస్ నాయకులు వైరావాసి మిట్టపల్లి నాగిజన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్,క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్,రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శులు నూతి సత్యనారాయణ, కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ధర్నా రాజశేఖర్, దొడ్డ పుల్లయ్య, సూర్యదే వర శ్రీధర్, పొదిలి హరినాథ్, గరిడేపల్లి కిషోర్ జాలాది రామకృష్ణ కర్నాటి హనుమంతరావు కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్లను సందర్శించిన డీఎంహెచ్వో.. కళావతి భాయ్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 15) మండలంలోని హెల్త్ సెంటర్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి మంగళవారం సందర్శించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో తవిసిబోడులో ఏర్పాటు చేసిన మెడికల్ మొబైల్ యూనిట్ను సందర్శించి పనితీరును పరిశీలించారు. సీతారాంపురం సబ్ సెంటర్ను సందర్శించిన డీఎంహెచ్వో సెంటర్ లో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్నితనిఖీ చేశారు. సబ్ సెంటర్ పని తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా, మురిగి గుంటలు ఉండకుండా పంచాయతీ రాజ్శాఖ అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. డీఎంహెచ్వో వెంట మండల వైద్యాధికారి డాక్టర్ బి.సురేష్ ఉన్నారు.


# క్రీస్తులో మీరందరూ బహుమానము పొందినట్టుగా పరిగెత్తుడి

**-యెహోవా కొరకు ఎదురుచూడు వారు అలయక పరుగెత్తెదరు**
**-దైవ సేవకులు పాస్టర్ ఐజాక్,జీసస్ హోమ్ ఫైర్ మినిస్ట్రీ నర్సంపేట**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల కేంద్రంలో దైవ సేవకుల సదస్సు పాస్టర్ జాన్ మందిరంలో పాస్టర్. టీ.విల్సన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.కే.ఆనంద రాజు,సిస్టర్ సంధ్యారాణి హాజరైనారు.దైవ వర్తమానం అందించటానికి హాజరైన పాస్టర్ ఐజాక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరలోక రాజ్యం కొరకు పరుగెత్తు వారందరూ... బహుమానము పొందునట్లుగా ప్రతి ఒక్కరూ పరుగెత్తాలని తెలియజేశారు. యెహోవా కొరకు ఎదురుచూసేవారు నూతన బలాన్ని పొందుతారని అన్నారు.యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదని ఎవరైతే ఎదురు చూస్తారో వారికి అన్ని ప్రభువైన క్రీస్తు అందిస్తారని అన్నారు.ప్రభువు పరిచారకులుగా బ్రతికిన కాలమంతా ప్రభువు కొరకు బ్రతుకుతూ అనేక ఆత్మల్ని రక్షించాలని సేవకుల్ని కోరారు.ఈ కూడికలో పాలుపంచుకున్న ప్రతి సేవకుడికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు,సేవకురాళ్లు పాలుపంచుకొని ప్రభు ఏసుక్రీస్తు నామములో ఆత్మీయ ఆనందాన్ని పొందారు.

# సేవింగ్ అవర్ ప్లానెట్, బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్‌పై అవగాహనా



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి మహిళా జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ,కరస్పాండెంట్ జి కె కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ టి సంధ్యారాణి అధ్యక్షతన సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ' సేవింగ్ అవర్ ప్లానెట్, బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ ' పైన సింపోజియం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా డాక్టర్.ఎం పూర్ణచంద్రరావు అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ బోటని , రామచంద్ర డిగ్రీ కళాశాల కొత్తగూడెం, డి రమేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ బోటని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ భూమికి వున్న సమస్యలు, వాతావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, తగు చర్యలు, భవిష్యత్తులో మన జీవన విధానం ఎలా మార్చుకోవాలో అంతరించి పోతున్న, జంతు, వృక్ష జాతులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినీలకు చక్కగా వివరించారు. డిరమేష్ మాట్లాడుతూ మైక్రో ప్లాస్టిక్ వల్ల నష్టాలు అవి మన శరీరంలో అవయవాలపై చూపే ప్రభావాన్ని చక్కగా వివరించారు. కరస్పాండెంట్ జి కె కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మానవ దేహం లోకి వెళ్ళినపుడు కలిగే నష్టాలు, క్యాన్సర్ ఎలా వస్తుందో వివరించారు . ప్రిన్సిపాల్ టి సంధ్యారాణి మాట్లాడుతూ సస్టైనబుల్ ఎన్విరాన్ మెంట్ ఎలా అభివృద్ధి చేయాలో సింగరేణి సంస్థ లో పాటించే పద్ధతులను సింగరేణి యాజమాన్యం ఎలా నిర్వహిస్తుందో వివరించారు. ఈ కార్యమంలో కాలేజి లెక్చరర్లు జె శ్రీలత, వి రమాదేవి, లైఫ్ సైన్స్ విభాగం అధ్యాపకురాళ్ళు ఎం భాగ్యమ్మ, పి సృజనకుమారి, డి అరుణ కుమారి, ఎస్ ఎన్ శ్రీలత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు ప్రహరీ గోడను కూల్చడం అన్యాయం

**బాధితులు పందిళ్ళ వెంకన్న, పిల్లి మీనమ్మ**

**అధికారుల ఉత్తర్వుల మేరకే కూల్చాం.. మున్సిపల్ కమిషనర్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** తన సొంత స్థలంలో నిర్మించుకున్న ప్రహరీ గోడను మున్సిపల్ అధికారులు కూల్చడం అన్యాయమని పట్టణంలోని 18వ వార్డుకు చెందిన పిల్లి మీనమ్మ, పందిళ్ల వెంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందని, 2020లో డాక్యుమెంటేషన్ వచ్చినట్లు తెలిపారు. అప్పుడు తాము బిఆర్ఎస్ పార్టీలో ఉన్నామని, అప్పుడు ఆక్రమణ కానిది ఇప్పుడెలా అవుతుందని ప్రశ్నించారు. తాము పార్టీ మారినందుకే ఇలా చేస్తారా అని, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గతంలో రోడ్డు మూసివేసిన విషయం కనబడలేదా అని ప్రశ్నించారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రహరీ గోడ విషయంలో అధికారులు తన వద్ద ఉన్న పత్రాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. 76 జిఓ ద్వారా పట్టా వచ్చిన విషయంపై అధికారులు సబ్ రిజిస్టర్ కు లెటర్ పెట్టగా, ఒరిజినల్ పత్రాలే అని సబ్ రిజిస్టర్ చెప్పినట్టు తెలిపారు. గత కొన్ని ఏళ్ల నుంచి మున్సిపాలిటీకి పన్నులు చెల్లించామన్నారు. దోబీ ఘాట్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 5 గుంటల భూమి కేటాయించడం జరిగిందని, ముఖ్యంగా ఆ స్థలన్ని సర్వే చేయకుండా తమ స్థలం ప్రభుత్వానిదని అనడం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ప్రహరీ గోడకు ఎవరు బాధ్యత వహిస్తారని, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ విషయంపై ఇల్లందు కమిషనర్ చింత శ్రీకాంత్ ను వివరణ కోరగా ధోబి ఘాట్ సమీపంలోని ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇల్లందు తహసిల్దార్ కు లేఖ రాయడం జరిగిందన్నారు. మీనమ్మ పేరుపై 76 జిఓ ద్వారా సుమారుగా 950 గజాల స్థలానికి పట్టా ఇవ్వడం జరిగిందని, వారి స్థలం 1200 గజాలకు పైగా ఉందని నివేదికలు వచ్చాయన్నారు. దింతో గత 15 రోజుల క్రితం వారిని మున్సిపల్ కార్యాలయానికి పిలిచి 76 జిఓ ద్వారా వచ్చిన పట్టాకు అదనంగా ఉన్న స్థలం ప్రభుత్వానికి చెందినదని, మీరే మీ హద్దు దాటి కట్టిన ప్రహరీ గోడను కూల్చాలని చెప్పామన్నారు. ప్రహరీ గోడను వారు కూల్చని పక్షంలో తమ సిబ్బందితో కూల్చడం జరిగిందన్నారు.

# సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రును కలిసిన ఐఎన్టీయూసీ ప్రతినిధులు







**కార్మిక సమస్యల పరిష్కారానికి వినతులు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** ఐఎన్ టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో ఐఎన్ టీయుసి ప్రతినిధి బృందం, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రుని వారి కొత్తగూడెం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలపై చర్చ జరగ్గా, వాటి తక్షణ పరిష్కారాన్ని కోరారు. కార్మికుల పేర్ల మార్పుపై అనేక సంవత్సరాలుగా సమస్యలు నెలకొనడాన్ని గుర్తుచేస్తూ, తక్షణమే సర్క్యులర్ జారీ చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హయ్యర్ సెంటర్‌కు రిఫర్ అయిన కార్మికులకు కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల జీతాలు నిలిపివేయబడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ బోర్డులను రెగ్యులర్‌గా నిర్వహించాలని కోరారు. ఉద్యోగం నుండి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి (సర్దార్లు సహా) ఒకవేళ వన్ టైమ్ రీ-ఎంప్లాయిమెంట్ అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ప్రస్తుతం ఇతర శాఖల నుండి ఎస్ అండ్ పిసి ని నైని బ్లాక్‌కు పంపే ప్రక్రియను నిలిపివేసి, నైని బ్లాక్ కోసం ప్రత్యేకంగా రిక్రూట్మెంట్ చేపట్టాలని సూచించారు. దాదాపు 3,700 మందికి పైగా ఉద్యోగుల కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉండటంతో, ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రులన్నింటిలో మందుల కొరత తలెత్తిన నేపథ్యంలో, తగిన ఔషధాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఫిట్ ఫర్ సేమ్ డ్యూటీ"గా ప్రకటించబడి, రిటైర్మెంట్‌కు రెండేళ్లలోపు ఉన్న కార్మికులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద మరో అవకాశాన్ని కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న సర్వే ఆఫీసర్ పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పట్ల డైరెక్టర్ గౌతమ్ పోట్రు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రతినిధులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, సెంట్రల్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం





**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ ఏడాది పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పాల కుటుంభం ఆధ్వర్యంలో మంగళవారం నగదు అందించి సన్మానించారు. స్వర్గీయ పుష్పాల జగన్నాథం, ఇందిరమ్మల జ్ఞాపకార్థము ఈ ఏడాది ఎస్ఎస్‌సి లో మండల టాపర్‌గా నిలిచిన పొగల్ల పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి అన్నపరపు ఉదయ్ గణేష్‌కి రూ 6 వేలు, ములకలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని సున్నం శశికళ కు రూ 5వేలను ప్రోత్సహకముగా అందచేశారు.ఈ సందర్భగా పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత వైరా ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ తమ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యానభ్యశించి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుష్పాల కుటుంభ సభ్యులు పుష్పాల చందర్ రావు, పుష్పాల సాయి, సందకూరి లక్ష్మి, మండల ప్రముఖులు బండి కొమరయ్య, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, పాలకుర్తి రత్నభూషణం, సుమిత్, గుమ్మడి దేవస్వామి, లోకేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, తదితరులు పాల్గొన్నారు.

# కొమరారం ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి

**బహుజన సమాజ్ పార్టీ నాయకులు కంపాటి నరేష్**




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలం, కొమరారం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న అనేక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు కంపాటి నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొమరారం పరిసర ప్రాంత ఆదివాసీ, గిరిజన, హరిజన, బిసి, మైనారిటీ ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి ఈ హాస్పిటల్ కి వచ్చే రోగులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాబట్టి సత్వరమే ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు స్పందించి హాస్పిటల్ లో 24గంటలు వైద్యాధికారిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా హాస్పిటల్ లో జనరేటర్ సౌకర్యం, హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడ, వాచ్ మాన్ ని నియమించాలని, ఇది వర్షాకాలం సీజన్ కావడం వలన అంటువ్యాధులు ప్రభలకుండా సరిపడా మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఇది వ్యవసాయ సీజన్ కాబట్టి పొలాలకు వెళ్లే రైతులు పాము కాటుకు గురి అయ్యే ప్రమాదం ఉందని రైతులకు ఇబ్బంది కలుగకుండా విషసార్పాల సంభందించిన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.

# నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

### ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణిలో గల నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం తక్షణమే సర్కులర్ ప్రకారం కనీస వేతనాలు, సీఎంపిఎఫ్, బోనస్ అమలు చేయాలని,లేనియెడల సింగరేణి వ్యాపితంగా ఆందోళనలో చేపడుతామని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు.మంగళవారం కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు అమలు, సీఎం పి ఎఫ్, బ్యాంకు ద్వారా వేతనాల చెల్లింపు, చట్టబద్ధమైన బోనస్, మెడికల్ సౌకర్యం తదితర విషయాలు ను అమలు చేయాలని ఉన్నతాధికారులు ఫిబ్రవరిలో సర్కులర్ ను ఇచ్చి మార్చి 1తేదీ నుండి అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ఫారెస్ట్ విభాగం అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.దీని మూలంగా ఎన్నో సంవత్సరాల నుండి పోరాడే సాధించుకున్న హక్కులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని హెచ్చరించారు. సింగరేణిలో సి అండ్ ఎండి హరిత హారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ఆ రంగంలో పనిచేస్తున్న నర్సరీ కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించరానిధన్నారు. అరకొర వేతనాలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సాంకేతిక కారణాలను పక్కనపెట్టి ఈ సంవత్సరం మార్చి నెల నుండి ఏరియర్స్ తో సహా నర్సరీ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు, చట్టబద్ధమైన బోనస్సు, సీఎంపిఎఫ్ ,బ్యాంకు ద్వారా వేతనాలు, హాస్పిటల్స్ సౌకర్యం మరియు హెచ్డిఎఫ్ సి బ్యాంకు లలో శాలరీ ఎకౌంట్లు ఓపెనింగ్ చేయడంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి, శారద, పద్మ, దేవి, లీల, అలివేలు, సరస్వతి, రామా పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్హత ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ లో ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్హత కోర్సుకు సింగరేణి ఉద్యోగస్తుల కోటా (రిజర్వేషన్)లో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ , రామగుండం కాలేజీ లో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలేజీ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, వరంగల్, తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందని సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలు ఎంబీబీఎస్ (మెడికల్) విద్యారత కోర్స్ లో చేరుటకు దరఖాస్తులు కోరారు. దరఖాస్తు చేసుకునే యువతీ యువకులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ ) చే నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) లో ఉత్తీర్ణులై ఉండాలి. నీట్ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా వారికి స్పాన్సర్షిప్ కల్పించడం జరుగుతుంది.స్పాన్సర్షిప్ కేవలం సింగరేణి (అధికారుల, ఉద్యోగుల) పిల్లలకు మాత్రమే. సింగరేణి (అధికారుల,ఉద్యోగుల) పిల్లలు (మగ/ఆడ)అర్హులని తెలిపారు.ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఈ మెడికల్ సీట్ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు వారి సంబంధిత మైన్స్/ డిపార్ట్మెంటులలో సంప్రదించి ఈనెల 25 తేదీ లోపు పంపించవలెనని తెలియజేశారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపే జీతాలు చెల్లించాలి

### భూక్య రమేష్ డిమాండ్



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కార్మికులకు ప్రతినెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి అడ్డాల మీద కార్మికులతో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఏడవ తారీఖు లోపే జీతాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రతి కాంట్రాక్టర్ కి నిబంధనలు ప్రకారం చెప్పినప్పటికీ 20 నుంచి 25 తారీకు లోపు చెల్లిస్తున్నారని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు అయ్యి నెలవారి కట్టుకునేటువంటి అప్పులు, ఇంటి ఖర్చులు అనేక సమస్యలతో సతమాతమవుతున్న స్థితి ఉందన్నారు. ఆలస్యం కోసం కాంట్రాక్టర్లను కార్మికులు అడిగితే ఇష్టం వచ్చిన రీతిలో సమాధానం చెబుతున్నారన్నారు . వెంటనే అధికారులు స్పందించి ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఎన్నిసార్లు పదే పదే సింగరేణి అధికారులకు, డైరెక్టర్లకి, సీఎండికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ జీతాలు చెల్లింపు విషయంలో మార్పు రావడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మీటింగ్లలో గూగుల్ సక్రం ,భాస్కర్, రాజేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియా జి.యం.ఎం.షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు జికెటీసీ, ఆర్.సి.హెచ్.పి లో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన,మరణించిన ఉద్యోగుల వారసులు 08 (ఎనిమిది) మందికి జికేటీసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ముఖాముఖీ (కౌన్సిలింగ్) వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించారు.అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జికేటీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్‌రావు, జికే ఓ సి మేనేజర్ ఎస్.ఎస్.ఆర్ మురళి, ఎస్ఈ (ఈ,ఎం) ఎస్.కే కరీముల్లా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, ఎండి ఖలీల్, షేక్. షకీల్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.